క్లుప్తంగా

నేడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సంఘీభావ సమావేశం

ఒంగోలు: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఆత్మీయ సంఘీభావ సమావేశాన్ని ఆదివారం స్థానిక కాపు కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పు రాయలసీమ (విభజనకు ముందు ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలు) ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డికి మద్దతుగా ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి ముఖ్యఅతిథులుగా వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, కృష్ణ, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర నాయకుడు కేశవరపు జాలిరెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గిరిప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొంటారన్నారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

బీజేపీతోనే మైనార్టీల అభివృద్ధి

- ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు


రంగారాయుడు చెరువు వాకర్స్ ట్రాక్ వద్ద ప్రజలతో మాట్లాడుతున్న సోము వీర్రాజు

ఒంగోలు టౌన్: మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు షేక్ కరీం బేగ్ అధ్యక్షతన స్థానిక విష్ణుప్రియ కన్వెన్షన్‌లో శనివారం నిర్వహించిన మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వీర్రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మైనార్టీల అభివృద్ధికి బీజేపీ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, సయ్యద్ బాషా, నాగుల్‌మీరా, నాగోతు రమేష్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో సోము వీర్రాజు పర్యటన...
జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ఒంగోలు నగరంలోని పలు ప్రాంతాల్లో సోము వీర్రాజు పర్యటించారు. నగరంలోని రంగారాయుడి చెరువు వద్ద వాకింగ్ చేస్తున్న వారిని కలిసి త్వరలో జరగనున్న ఎమెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు. గాంధీరోడ్డులోని గాంధీ మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అక్కడి నుంచి పాదయాత్రగా బయలుదేరి దివంగత బీజేపీ నాయకుడు కొణిజేటి బద్రీరంగనాథ్ నివాసానికి వెళ్లి ఆయనకు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యుల యోగక్షేమాలడిగి తెలుసుకున్నారు. అనంతరం డీమార్ట్ పక్కనున్న బీకే అపార్‌మెంట్‌లో నివసిస్తున్న వారిని కలిసి ఓట్లు అభ్యర్థించారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణ

- ఆక్రమణలు తొలగించడానికి రెవెన్యూ అధికారుల యత్నం


అక్రమంగా వేసిన వెంచర్‌లో కొలతలు వేస్తున్న రెవెన్యూ అధికారులు

మద్దిపాడు: మండలంలోని గుండ్లాపల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న 163/2 సర్వే నంబర్‌లో నాగులప్పులపాడు మండలం తక్కెళ్లపాడుకు చెందిన రైతులకు 1.06 సెంట్ల భూమి ఉంది. సదరు రైతులు గుండ్లకమ్మ కాలువకు ఒకరు 6 సెంట్లు, మరొకరు 7 సెంట్లు భూమి ఇచ్చి పరిహారం తీసుకున్నారు. కానీ, ప్రస్తుతం ఆన్‌లైన్‌లో సదరు స్థలం తగ్గించి నమోదు కాకపోవడంతో ఆ రైతులు వారి పొలంతో పాటు గుండ్లకమ్మ ఎడమ కాలువకు ఇచ్చిన స్థలాన్ని కూడా ఆక్రమించి వెంచర్‌కు ఉత్తరం వైపు ఉన్న రోడ్డు విస్తరణకు గతంలో ప్రభుత్వం సేకరించిన స్థలాన్ని కూడా ఆక్రమించి వెంచర్ వేశారు. దీనిపై కన్వర్షన్‌కు ఫైల్ నడపడానికి ప్రయత్నాలు జరుగుతుండగా, కొందరు వ్యక్తులు ఆ లే అవుట్ పరిశీలించాలని, చాలా అక్రమాలు జరిగాయని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు తహసీల్దార్ లక్ష్మీనారాయణ స్పందించి వెంచర్ వద్దకు వెళ్లి కొలతలు వేసి పూర్తి వివరాలు తనకు చెప్పాలని ల్యాండ్ సర్వే డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్ బాబూరావు, విలేజ్ సర్వేయర్ శివశంకర్‌లను ఆదేశించారు. వారు వెంచర్‌ను కొలిచి 13 సెంట్ల మేర ఆక్రమణలు జరిగినట్లు నిగ్గు తేల్చారు. వెంటనే ప్రభుత్వ భూమిలో ఉన్న ఆక్రమణలు తొలగించాలని సదరు రైతులను అధికారులు హెచ్చరించారు.దీనిపై సోమవారం తహసీల్దార్‌కు పూర్తి స్థాయిలో నివేదిక ఇవ్వనున్నట్లు మండల సర్వేయర్ తెలిపారు.


ఒంగోలు : కేశవస్వామిపేట శివాలయం వద్ద బారులుదీరిన భక్తులు


కొత్తపట్నం : విద్యుత్ దీపాలతో అలంకరించిన నాగేశ్వరస్వామి ఆలయం

ఓం నమః శివాయ


ఒంగోలు : సంతపేట సాయిబాబా ఆలయంలోని శివాలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న మహిళలు


ఒంగోలు : సంతపేట సాయిబాబా ఆలయంలో శివపార్వతుల కళ్యాణం


రామతీర్థంలో పూజలందుకుంటున్న మోక్షరామలింగేశ్వరుడు


ఒంగోలు : పూజలందుకుంటున్న స్వామివారు

- మహాశివరాత్రి సందర్భంగా మార్మోగిన శివనామస్మరణ
- ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల్లోని ఆలయాల్లో బారులుదీరిన భక్తులు
- లయకారుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు
- ఒంగోలులో స్వామివారికి అభిషేకం చేసిన ఎమ్మెల్యే బాలినేని దంపతులు

ఒంగోలు టౌన్: మహాశివరాత్రిని పురస్కరించుకుని శైవక్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఓం నమః శివాయ అంటూ శివనామస్మరణతో మార్మోగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయాలకు చేరుకున్నారు. స్వామివారి దర్శనం కోసం బారులుదీరారు. ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల్లోని దేవస్థానాల ప్రాంగణాలు భక్తజనసందోహంగా మారాయి. ఒంగోలు నగరంలో ఎటుచూసినా పండుగ వాతావరణం నెలకొంది. సంతపేట సాయిబాబా దేవాలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన సతీమణి శచీదేవి దంపతులు పాల్గొని శివలింగానికి అభిషేకం నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. కేశవస్వామిపేటలో వేంచేసి ఉన్న అతిపురాతన కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి పండుగను వైభవోపేతంగా నిర్వహించారు. కొప్పోలులోని మహాశివరాత్రి పర్వదినం, శని త్రయోదశిని పురస్కరించుకుని శ్రీ కార్యసిద్ధి ప్రసన్నాంజనేయస్వామికి విశేష పూజలు చేశారు. భారీ సంఖ్యలో చేరుకున్న భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. నగరంలోని ఫ్యాన్సీ గూడ్స్ అసోసియేషన్ హాలులో ద్వాదశ జ్యోతిర్లింగాలు, కై లాసగిరి దర్శనం, పాలాభిషేక శివలింగాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడే సర్వరోగాలను, సర్వ సమస్యలను దూరం చేసే యోగ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం విశేషం. ఆదివారం ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు దర్శనం కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అజ్ఞానాంధకారంలో ఉన్న ఆత్మలకు జ్ఞానజ్యోతి వెలిగించుటకు పరంజ్యోతి స్వరూపుడైన పరమాత్మ అవతరించిన దానికి గుర్తుగా మహాశివరాత్రి పండుగను జరుపుకుంటారని బ్రహ్మకుమారి మాధవి తెలిపారు.


ఒంగోలు : కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లోని రాజరాజేశ్వరస్వామి ఆలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న అర్చకుడు

కొత్తపట్నం, మడనూరులో భక్తిశ్రద్ధలతో శివరాత్రి వేడుకలు...
కొత్తపట్నం: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు శివాలయాల్లో భక్తిశ్రద్ధలతో శనివారం వేడుకలు నిర్వహించారు. మండలంలోని మడనూరులో రామలింగేశ్వరస్వామి, కొత్తపట్నంలో నాగేశ్వరస్వామి, పాదర్తిలో భవన్నారాయణస్వామి ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మడనూరులో రామలింగేశ్వరస్వామి ఆలయంలో పర్వతవర్ధినీదేవికి కుంకుమార్చన నిర్వహించారు. ఏనుగు వాహనంపై గ్రామోత్సవం జరిపారు. రాత్రికి జాగారం చేసి తెల్లవారుజామున కల్యాణ మహోత్సవం నిర్వహించారు. కొత్తపట్నం నాగేశ్వరస్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు బారులుదీరారు. విద్యుత్ డీఈ మోహన్‌రావు, రెండో పట్టణ సీఐ రాఘవరావు రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో విద్యుత్ దీపాలతో ప్రభలు ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా రామలింగేశ్వరస్వామి, నాగేశ్వరస్వామి, భవన్నారాయణ స్వామి ఆలయాల ఈవోలు జి.రమణారెడ్డి, వరదారెడ్డి ఏర్పాట్లు చేశారు. ఎస్సై కొక్కిలగడ్డ మధుసూదన్‌రావు బందోబస్తు నిర్వహించారు.

రామతీర్థంకు పోటెత్తిన భక్తులు...
చీమకుర్తి: శివరాత్రి సందర్భంగా శనివారం పవిత్ర పుణ్యక్షేత్రమైన రామతీర్థంకు భక్తులు పోటెత్తారు. రామతీర్థంలోని శ్రీమోక్షరామలింగేశ్వరస్వామితో పాటు సమీపంలోని గంగమ్మ దేవతలను దర్శించుకుని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. శనివారం తెల్లవారుజాము నుంచే చీమకుర్తి పట్టణంలోని భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు రామలింగేశ్వరుడిని దర్శించుకున్నారు. పొదిలి, ఒంగోలు, సంతనూతలపాడు, తాళ్లూరు, చుట్టుపక్కల మండలాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. చీమకుర్తి హరిహరక్షేత్రంలో వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతులు, శిద్దా సుధీర్ దంపతులు, కుటుంబ సభ్యులు పూజలు చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి రామతీర్థంలో పూజలు చేశారు. రామతీర్థంలోని శ్రీయోగి వేమన రెడ్ల సత్రంలో భక్తులకు అన్నసంతర్పణ చేశారు. రాధాకృష్ణ యాదవుల సత్రంలో తహసీల్దార్ పిన్నిక మధుసూదన్‌రావు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కులాలవారీగా ఉన్నటువంటి సత్రాలలో వారి వారి సామాజిక వర్గాలకు చెందిన భక్తులకు అన్నదానాలు చేశారు. చీమకుర్తి పట్టణంలోని సాక్షి రామలింగేశ్వర స్వామి ఆలయంలో కూడా శివరాత్రిని పురస్కరించుకుని స్థానిక భక్తులు పూజలు నిర్వహించారు.

సంతనూతలపాడు మండలంలో...
సంతనూతలపాడులోని శ్రీత్రిపురాంతకేశ్వరస్వామి ఆలయంతో పాటు పేర్నమిట్ట, చిలకపాడు, మద్దులూరు తదితర గ్రామాల్లో స్థానిక భక్తులు శైవక్షేత్రాల్లో శివరాత్రి పండుగ సందర్భంగా పూజలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దుంపా రమణమ్మ, స్థానిక భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

అంతా శివమయం...
మద్దిపాడు: మండలంలోని శైవాలయాల్లో శనివారం భక్తులు బారులుదీరి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. మద్దిపాడు, గుండ్లాపల్లి తదితర ఆలయాలకు తెల్లవారు జామునే భక్తులు చేరుకుని స్వామివారికి పూజలు చేశారు.


జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లిని శ్రీశైలం ఆలయంలో కలుసుకున్న నంద్యాల కలెక్టర్, ఈవో

శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న జెడ్పీ చైర్‌పర్సన్...

చీమకుర్తి: జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ శివరాత్రి సందర్భంగా శనివారం శ్రీశైలంలోని శ్రీమల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు. నంద్యాల జిల్లా కలెక్టర్, ఆలయ ఈవోలు వెంకాయమ్మను కలిసి ఆలయ మర్యాదలు చేశారు.


సంతనూతలపాడులో పూజలు చేస్తున్న దుంపా చెంచిరెడ్డి, దుంపా రమణమ్మ


ఒంగోలు : రుద్రాక్షల అలంకరణలో సంతపేట సాయిబాబా ఆలయంలోని శివాలయం


ఒంగోలు : కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లోని రాజరాజేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ


కొత్తపట్నం : విద్యుత్ దీపాలతో శివపార్వతుల సెట్టింగ్


మడనూరులో రథోత్సవానికి సిద్ధమైన రథం


ఒంగోలు : చిన్న ప్రభ కట్టి ఊరేగిస్తున్న చిన్నారులు


రామతీర్థం సత్రంలో అన్నదానం చేస్తున్న మారం వెంకారెడ్డి


చీమకుర్తి హరిహరక్షేత్రంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, కుటుంబ సభ్యులు


ఒంగోలు : ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో హిమాలయంలో శివలింగం సెట్టింగ్


మద్దిపాడు శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


ఒంగోలు : సంతపేట సాయిబాబా ఆలయంలో శివాలయానికి క్యూ కట్టిన భక్తులు


రామతీర్థంలో మోక్షరామలింగేశ్వరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

మాచవరంలో పూజలు చేసిన ఎమ్మెల్యే టీజేఆర్

నాగులుప్పలపాడు: మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని శివాలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాచవరం గ్రామంలోని కాలభైరవస్వామి ఆలయంలో మద్దిపాడు ఏఎంసీ మాజీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పూజలు చేసిన అనంతరం ఇనగంటి సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై ఎమ్మెల్యే మాట్లాడారు. మాచవరం ప్రజల అండదండలతో ఇనగంటి సోదరుల రాజకీయ ప్రస్థానం సుదీర్ఘకాలం సాగడం ఆనందంగా ఉందన్నారు. వైఎస్సార్ సీపీ యువనాయకుడు శింగారావు ఆధ్వర్యంలో ఓబన్నపాలెంలో విద్యుత్ ప్రభ ఏర్పాటు చేశారు. ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, సంతనూతలపాడు, చీమకుర్తి జెడ్పీటీసీలు దుంపా రమణమ్మ, వేమా శ్రీనివాసరావు, నాగులుప్పలపాడు, సంతనూతలపాడు మండలాల పార్టీ కన్వీనర్లు పోలవరపు శ్రీమన్నారాయణ, దుంపా చెంచిరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు పేరాల చెన్నకేశవులు, కొలకలూరి విజయ్‌కుమార్, కూనం పూర్ణచంద్రరావు, మారెళ్ల వెంకట శేషయ్య పాల్గొన్నారు.


ఇనగంటి వారి విద్యుత్ ప్రభపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే టీజేఆర్